తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
28 ఫిబ్రవరి 2025
పేజీలు : 08
Follow :

## మంచిర్యాల జిల్లాలో

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్రిక్తత

- బిజెపి , పోలీసుల మధ్య తోపులాట
- బిజెపి నాయకునిపై చేయి చేసుకున్న ఎస్ఐ
- ఎస్ఐ పై చర్య తీసుకోవాలని బిజెపి రాస్తారోకో
- సంఘటన స్థలానికి రామగుండం సిపి చేరుకొని ఆందోళనకారుల అరెస్ట్
- ఈ ఘటన మినహా ప్రశాంతంగా కొనసాగిన పోలింగ్





**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలోని తీగల్‌పహాడ్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సెంటర్ సమీపంలో పోలీసులకు బీజేపీ నాయకులకు తోపులాట తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. బీజేపీ నాయకుడు కమలాకర్ రావు పోలింగ్ కేంద్రంలోనికి వెళ్తుండగా స్థానిక ఎస్ఐ సుగుణాకర్ అడ్డుకోవడంతో ఉద్రిక్తతకు దారితీసింది. బీజేపీ నాయకుడికి ఎస్ఐ సుగుణాకర్ కు మధ్య వాగ్వివాదం నెలకొంది . కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లోపలికి వెళ్తుంటే సహకరిస్తున్నారని బీజేపీ నాయకులను అడ్డుకోవడం ఏమిటని ఎస్ఐ తో వాగ్వివాదం జరగడంతో ఇందులో కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకోవడంతో రెండు వర్గాలు బాహాబాహీకి దిగాయి.బిజెపి కాంగ్రెస్ నాయకులు మధ్య కొంత సేపు వాగ్వాదం చోటుచేసుకుంది . ఈ ఘర్షణలో కొంతమంది రాళ్లు వేయడంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బిజెపి నాయకుడు కమలాకర్ పై ఎస్ఐ సుగుణాకర్ దాడికి పాల్పడ్డారని బిజెపి నాయకులు కార్యకర్తలు అక్కడే జాతీయ రహదారిపై రాస్తారోకోకు దిగారు. ఎస్ఐ సుగుణాకర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ రాస్తారోకో చేయడంతో రోడ్డుకు ఇరువైపుల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. బిజెపి నాయకుని పై దాడికి పాల్పడిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. తీవ్ర ఉద్రిక్తత జరుగుతున్న సమయంలో రామగుండం సీపీ శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారుల్ని చెదరగొట్టారు. రోడ్డుపై రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులను అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... తీవ్ర ఉద్రిక్తతకు కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న ఎన్నికలలో మిగతా 2లో..



## పోలింగ్ కేంద్రాల పరిశీలన

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్...

**కడెం, ఫిబ్రవరి 27(జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల ఇంజనీరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ శాతం వివరాలను కంట్రోల్ రూమ్ నకు అందజేయాలన్నారు. ఓటర్ల కోసం ఏర్పాటుచేసిన త్రాగునీరు, అత్యవసర వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు నిరంతరం పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలన్నారు. ఇప్పటివరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లు అనుమతించకూడదని సూచించారు. వరుసలో నిలబడిన ఓటర్లను, పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు. మిగతా 2లో..



## ప్రమాదకరంగా విద్యుత్ తీగలు!

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 27(జనం సాక్షి):** విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. మండలంలోని అమృతండా గ్రామ శివారు బోజ్య తండాకు వెళ్లే రహదారిలో బానోతు నరసింహకు చెందిన మొక్కజొన్న చేనులో విద్యుత్ తీగలు చేతికి అందేంత ఎత్తులో ఉండి ప్రమాదకరంగా మారాయి. విద్యుత్ తీగలు కిందికి ఉండడంతో మొక్కజొన్న చేనుకు సాగునీళ్లు పెడదామంటే భయమేస్తుందని రైతు నరసింహ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అంతేకాక ఇవే విద్యుత్ తీగలు రోడ్డుపై నుండి వెళ్తున్న వారికి ఇబ్బందికరంగా మారాయని ట్రాక్టర్లు పోయిన తగిలే విధంగా ఉన్నాయని ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని తండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ తీగలు కిందికి వేలాడకుండా సరిచేసి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

- పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించగా వరంగల్ జిల్లాలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ సరళి ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉదయం ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 2352 మంది ఓటర్లు ఉండగా 94.13 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని అప్రమత్తం చేసింది. ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 13 మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు సెంట్రల్ డిసిపి షేక్ సలిమాతో కలసి వరంగల్ పట్టణంలోని ఇస్లానియా కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ పక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించగా, జిల్లాలోని 13 మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. జిల్లాలోని 13 మండలాలో 2352 ఓట్లకు గాను 2214 ఓట్లు94.13 శాతంతో నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఉపాధ్యాయ ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు వేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగక పోవడంతో అధికారులు పోలింగ్ అధికారులు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి, ఫిబ్రవరి 27 (జనం సాక్షి):** భూపాలపల్లి, కాటారం మండలాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియ, భద్రతా చర్యలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా? అధికారులు విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారా? వంటి అంశాలను పరిశీలిస్తూ. అధికారులకు మార్గనిర్దేశం చేస్తూ ఎన్నికల నియమావళి ప్రకారం ఓటింగ్ ప్రక్రియ నిరాదంబరంగా కొనసాగించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని



ఆయన అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 4 గంటల జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 93 శాతం పోలింగ్ జరిగింది. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ శాంతి భద్రతల నడుమ సజావుగా కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు శ్రీనివాసులు, నాగరాజు, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు వాటర్ బాటిల్స్ పంపిణీ



**పాలకుర్తి, ఫిబ్రవరి 27 (జనంసాక్షి)** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు, శ్రీసోమేశ్వర లక్ష్మినరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు దేవాలయానికి వచ్చే భక్త జనాల దాహార్తిని తీర్చాలని సదుద్దేశంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు ల సౌజన్యంతో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఉచిత వాటర్ బాటిల్స్ ను ట్రస్ట్ చైర్మన్ బానోత్ మహేందర్ నాయక్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జాటోత్ రాహుల్ నాయక్, లకావత్ వెంకట్ నాయక్, లకావత్ నాగరాజు నాయక్,భూక్యా కిషన్ నాయక్ ఉన్నారు,

## మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్రిక్తత

ప్రశాంతకు భంగం కలిగించిన వారిని గుర్తించి గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.ఈ ఘటన మినహా మంచిర్యాల జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

### పోలింగ్ కేంద్రాల పరిశీలన

అనంతరం కడెం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందజేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్దేశ్వరుడు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 27(జనం సాక్షి):** ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్దేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చాడు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో శ్రీ సిద్దేశ్వరుడుని ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు అన్నంతో ప్రత్యేకంగా అలంకరించి అన్న పూజను నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ సిద్దేశ్వరుడికి మొక్కులను సమర్పించారు.

## అలరించిన చిన్నారుల నాట్యం



**బచ్చన్నపేట ఫిబ్రవరి 27 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ స్వయంబు సిద్దేశ్వర స్వామి ఆలయం దగ్గర శివరాత్రి సందర్భంగా చేసినట్టి నాట్యాన్ని భక్తులు తిలకించారు. మాస్టర్ ప్రకాష్. సంతోష్ తో పాటు కుడికాల అక్షిత. ఎక్కాల దేవి కాత్యాయిని. జ్యోత్స్న. గిద్దల జోష్న. మేడి అక్షయ. పేరుని నాట్యం చేశారు

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

- పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :** వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి సంబంధించి జరిగిన ఎన్నికలకు హనుమకొండ జిల్లాలో గురువారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది. హనుమకొండలోని యూనివర్సిటీ లా కాలేజీ , కాకతీయ డిగ్రీ కళాశాల లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళీని గురించి పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సాగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో 5215 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో 4780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనికి సంబంధించి 91.66 ఓటింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 166 ఓట్లు ఉండగా 103 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ మండలాల్లో 62.05 శాతం ఓటింగ్ నమోదయింది. మెదక్, నిజామాబాద్,, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 4585 మంది ఓటర్లు ఉండగా 1780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 38.82 ఓటింగ్ శాతం నమోదయింది.

## విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి



**చిట్యాల ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై పాడి గేదే మృతి చెందిన సంఘటన మండలంలోని చల్లగరిగ గ్రామంలో గురువారం ఉదయం జరిగింది. బాధితురాలు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. చల్లగరిగ గ్రామంలోని ఇంచర్ల లక్ష్మికి చెందిన పాడి గేదె మేత కోసం ఉదయం గ్రామ శివారులోని సామల శ్రీహరి చేను వైపు వెళుతున్న క్రమంలో అక్కడే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు గల ఎర్త్ వైరుకు తాకింది. ఈ క్రమంలో ఎర్త్ వైర్ కు విద్యుత్ సరఫరా కావడంతో పాడి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన పాడి గేదె విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని బాధితురాలు తెలిపింది. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన గేదెకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితురాలు కోరుతున్నారు.

# అగ్నిగుండ ప్రవేశంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**బచ్చన్నపేట ఫిబ్రవరి 27 ( జనం సాక్షి):** నాలుగు రోజులుగా జరుగుతున్న శివపార్వతుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు గురువారం అగ్నిగుండ ప్రవేశంతో ముగిశాయి. బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామంలోని శ్రీ స్వయంభూ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 24న గంగా పూజతో ప్రారంభమయ్యాయి బుధవారం శివపార్వతుల కల్యాణము అంగరంగ వైభవంగా జరిగాయి ముందుగా ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్వామివారికి ప్రత్యేక పూజలు చేయగా రాత్రి జరిగినటువంటి శివపార్వతుల కళ్యాణం లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. గురువారం ఉదయం అష్ట దిక్వాల పూజ. బలిహరణ. అగ్నిపూజ . ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ భక్తులతో అగ్నిగుండ ప్రవేశం చేయగా రాత్రి 8 గంటలకు గెలుపు ఆశీర్వాదంతో ఈ ఉత్సవాలు ముగిశాయి.



ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి. ఈవో చిందం వంశీ. పాలకమండలి సభ్యులు సూత్రమె రమేష్. నిమ్మ కరుణాకర్ రెడ్డి. వెంకటేష్. వల్లాల సత్యనారాయణ. బాల భాస్కర్. నేరెళ్ల రాజయ్య. నిమ్మ కరుణాకర్ రెడ్డి. రావుల బిక్షపతి. కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. ఈర్ల శ్రీరాములు. ఆలయ సిబ్బంది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## పెద్ద కొరుపోలులో శివరాత్రి పర్వదిన వేడుకలు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :** మహాశివరాత్రి పండుగ సందర్భంగా పెద్ద కొరుపోలు శివాలయంలో ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ఉదయం నుండి అభిషేకాలు నిర్వహించారు.రాత్రి శివ పార్వతుల కళ్యాణం పురోహితులు శాస్త్ర యుతంగా నిర్వహించారు రాత్రి 12 గంటలకు లింగోద్భవం సందర్భంగా భక్తులు అభిషేకాలు నిర్వహించారు.తదుపరి వరంగల్ కు చెందిన చిదురాల సుదర్శన్ మరియు గాయత్రి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామానుజన్ మంజుల జగదీశ్వర్ స్వామి నరేంద్ర రేష్మ తిరునగరి రజినీకాంత్ శాలిని మరియు ఆలయ అర్చకులు నర్సింగోజు లక్ష్మీనాచార్యులు బిక్షమయ్య చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన ఆర్డీవో వెంకన్న



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** ఉపాద్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల కు సంబంధించి చిల్పూర్ మండల కేంద్రములోని పోలింగ్ కేంద్రం నెంబ ర్16, ఘనపూర్ స్టేషన్ మండల కేంద్రంములోని పోలీంగ్ కేద్రం నెంబర్ 12 ను గురువారం ఆర్డిఓ డిఎస్ వెంకన్న పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్లు సరస్వతి, వెంకటేశ్వర్లు, గిర్దావర్లు వినీత్, శ్రీకాంత్, సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపేశ్వరునికి ఘనంగా మహా అన్నపూజ

**గణపురం, ఫిబ్రవరి 27 ( జనం సాక్షి):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం లింగోద్భవ రుద్రాభిషేకం అనంతరం గురువారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహ అన్న పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం స్వామి వారికి మహ అన్న పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం ఉదయం గణపతి పూజ అనంతరం అర్చకులు గంగాధర్ వినయ్, నాగరాజు, విజయ్ కుమార్, శంకర్ లు మొదట రుద్రాభిషేకం అనంతరం మహ అన్న పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# తొర్రూరు టీచర్స్ క్లబ్‌కు అవార్డుల పంట




**తొర్రూరు టౌన్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ వారు సేవా కార్యక్రమాల్లో రీజియన్ మీట్ లో అత్యధిక అవార్డులు సాధించి అందరి మన్ననలు పొంది తమకు సాటి లేరని చాటి చెప్పారు. జిల్లా కేంద్రం మహబూబాబాద్ ఆర్తి గార్డెన్స్ లో నిర్వహించిన రామ సహాయం రీజియన్ మీట్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ కి అవార్డుల పంట పండింది .మొత్తం తొమ్మిది క్లబ్బులు ఈ రీజన్ మీట్ లో పాల్గొనగా అత్యధికంగా పదిహేడు అవార్డులు పొంది ముందు వరుసలో నిలిచినట్లు టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా రీజియన్ మీట్ లో నిర్వహించిన బ్యానర్ ప్రెజెంటేషన్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అందరినీ ఆలోచింపజేసే విధంగా ప్రయాగరాజ్, శివరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని టీచర్స్ క్లబ్ ఇచ్చిన బ్యానర్ ప్రెజెంటేషన్ శివుడు, సాధువులు,ఋషులు, మునులు, లక్ష్మీ నరసింహ స్వామి, వినాయకుడు వంటి వేషధారణ లో పాల్గొని సబికులందరినీ అలరింపజేసారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ అధ్యక్షులు చింతల సురేష్ గారు మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ , కోశాధికారి ఎద్దు వెంకన్న ,పూర్వ అధ్యక్షులు రాయిపల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్, ఇల్లెందుల శ్రీనివాస్, రామయ్య ,సభ్యులందరి సహకారంతో పూర్వ గవర్నర్లు పూర్వ గవర్నర్లు డాక్టర్ రాజేందర్ రెడ్డి ,లక్ష్మీ నరసింహారావు ,పూర్వ రీజియన్ చైర్మన్ శారద మేడం, వెంకన్న , జోన్ చైర్మన్ రేగూరి శ్రీదేవి సూచనలు సలహాలు సహకారాలతో ఇన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించామని రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇదే స్ఫూర్తిని అందరు కూడా కనబరచాలని మా సేవలను గుర్తించి అవార్డ్స్ ఇచ్చినందుకుగాను రీజియన్ చైర్మన్ రామసహాయం వెంకటరెడ్డి దంపతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ ఆర్టిస్ట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ప్రణాళిక

**భూపాలపల్లి, ఫిబ్రవరి 27 (జనం సాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ వారి ఆధ్వర్యంలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మార్చి 1వ తారీకు నాడు కృష్ణ కాలనీ, పైలెట్ కాలనీ ,సుభాష్ కాలనీ పలు కాలనీలో మహిళలకు అన్ని గనుల మీది మహిళా ఉద్యోగులకు, అన్ని డిపార్ట్మెంట్ల మహిళా ఉద్యోగులకు, సాయంత్రం 4 గంటలకు అంబేద్కర్ గ్రౌండ్ లో. అదేవిధంగా 1000 కోటర్స్, మంజునగర్, రామప్ప కాలనీ మహిళలకు ఉదయం 9 గంటలకు 1000 కోటర్స్ నందుగల ఫంక్షన్ హాల్‌లో మార్చి 3వ తారీకు నాడు లేడీస్ క్లబ్ మెంబర్స్ కు ఇల్లందు క్లబ్ నందు. వీరందరికీ ఆటల పోటీల అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహిస్తామని అధికార ప్రతినిధి కావూరు మారుతి ప్రకటనలో తెలియజేశారు. పోటీలో విజేతలైన వారికి మార్చి 8వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇల్లందు క్లబ్ నందు బహుమతులు అందజేస్తారు. కావున అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం



**నెరడిగొండ ఫిబ్రవరి27(జనంసాక్షి) :** పట్టభద్రుల మద్దతు భారీగా ఉండడంతో ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.గురువారం రోజున మండల కేంద్రంలోని జడ్పీఎస్ పాఠశాలల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నిక ఓటింగ్ తీరును పరిశీలించారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా ముందుకు సాగుతున్నట్లు రాజకీయ విశ్లేషకుల ప్రకారం గెలుపు ఖాయమని పేర్కొన్నారు. నేరడిగొడతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ ఇదే విధంగా మద్దతు కొనసాగితే కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**బోథ్ ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** సొనల మండల కేంద్రం సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఒకరు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.స్థానికుల తెలిపిన వివరాల మేరకు సొనల గ్రామానికి చెందిన ఇసాక్ (48) గ్రామానికి చెందిన పోశెట్టి తో కలిసి టివిటి గ్రామం వైపు నుండి సొనల కు వస్తున్నారు. మహారాష్ట్ర కు చెందిన ఓ వ్యక్తి సొనల నుండి సాకెర వైపు వెళ్తున్నాడు. బుధవారం రాత్రి టివిటీ ఎక్స్ రోడ్ వద్ద ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా ఢీకొనడంతో సోనాల వాసులు తీవ్ర గాయాల పాలయ్యారు. వెంటనే క్షతగాత్రులను రిమ్స్ కు తరలించి చికిత్స అందిస్తుండగా గురువారం తెల్లవారుజామున ఇసాక్ అనే వ్యక్తి మృతి చెందాడు మృతుడికి భార్య, ఓ కుమారుడు,కూతురు ఉన్నారు.

## మనస్థాపంతో ఒకరు మృతి

**చిట్యాల ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** మనస్థాపంతో ఒకరు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మండలంలోని కాల్వపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పెద్ది కిష్టయ్యకు ఇద్దరు కుమారులు. కూలి పని చేస్తూ జీవనం సాగించేవారు. అందులో పెద్ద కుమారుడు పెద్ది సతీష్ మద్యానికి బానిసై భార్యతో గొడవ పడగా ఒక నెల క్రితం తల్లి గారి ఇంటికి వెళ్లింది. ఈ క్రమంలో అతను మద్యానికి బానిసై మనస్థాపంతో గురువారం మధ్యాహ్నం 11-30 గంటలకు తన ఇంటిలో ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుడు బ్రతికే ఉన్నాడని కుటుంబ సభ్యులు అతన్ని దింపి ఆర్ఎంపి డాక్టర్ను పిలవగా అతను మృతి చెందినట్లు నిర్ధారించారని మృతుని తండ్రి కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.



## పోలీస్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

**ఖానాపూర్ ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ జానకి షర్మిల పరిశీలించారు. గురువారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. పోలింగ్ నిర్వహణ సజావుగా సాగుతుందని, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకుంటున్నారని ఆమె స్పష్టం చేశారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, ఏ ఎస్పి రాజేష్ మీనా, సిఐ సైదారావు లు ఉన్నారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ బలగాలను భారీగా మోహరించి బందోబస్తు నిర్వహించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న డీసీసీ అధ్యక్షులు



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి27,జనంసాక్షి,** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మామడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గురువారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క పట్టబద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డిసిసి అధ్యక్షులు



**నిర్మల్ పట్టణం ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :** పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం, ఆర్ అండ్ బి కార్యాలయం లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల ఇంచార్జ్ మాజీ మంత్రి వేణుగోపాల చారి, జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు. పోలింగ్ నిర్వహణ కోసం పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క పట్టభద్రులు,ఉపాధ్యాయులు తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్ అలీ, మైనార్టీ యూత్ అధ్యక్షులు హేతేషన్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పల గణేష్, సీనియర్ నాయకులు జిషాన్ అలీ పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## బోథ్‌లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్





**బోథ్ ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** మండలంలో 1233 పట్టభద్రుల ఓటర్లు ఉండగా 846 నమోదయ్యాయి..95 ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 90 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ముగిసే సరికి 68 శాతం పట్టభద్రులు ఎమ్మెల్సీ, 95 శాతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోలింగ్ శాతం నమోదయింది.

**సారంగాపూర్ ఫిబ్రవరి 27 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలో పట్టభద్రుల పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. 73.1 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. సారంగాపూర్ మండల పట్టభద్రుల ఓట్లు మొత్తం 1000 ఉండగా అందులో 731 పోలింగ్ అయ్యాయి.

## మహిళలకు బహుమతుల ప్రదానం



**పర్వతగిరి ఫిబ్రవరి 27 ( జనం సాక్షి ) :** బుధవారం రాత్రి ఘనంగా రోలకల్ శంభుని గుడి లో శివరాత్రి ఉత్సవాలు జరిగాయి. ఈ మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శేషు నాగపురి సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చాలామంది మహిళలు ఉత్సవంగా పాల్గొనడం జరిగింది. ఈ ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు నాగపూర్ సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ నాగపురి రాజా గౌడ్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పోటీలలో ప్రథమ బహుమతులు మూడు దేవి, సంకినేని లలిత, మడ్డి అక్షయ, మూడు సుష్మిత, గాజుల హన్సిక, మూడు అఖిల్ ద్వితీయ బహుమతి పొందిన మహిళలు మడ్డి దీక్ష, మూడు అర్చన, బొమ్మెర అశ్విని, గుగులోత్ శాంతి, మడ్డి శారద, బానోత్ అనిల్ బహుమతులు పొందారు.

# కోటగుళ్లలో ఘనంగా శివరాత్రి మహాజాగరణ

- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర,ఎమ్మెల్సీ సిరికొండ
- నేత్రపర్వంగా శివ కళ్యాణ మహోత్సవం

**గణపురం ,ఫిబ్రవరి 27 ( జనం సాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి లు కోట గుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో కల్యాణోత్సవ క్రతువులను తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు, నిర్వహించారు. కళ్యాణోత్సవ



కార్యక్రమానికి లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి దంపతులు,జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమానంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి, విద్యార్థులు కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాగరణ ఉత్సవాల్లో పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారు. ముఖ్యంగా కూచిపూడి భరతనాట్యం బృందాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. కనివిని ఎరగని రీతిలో కోటగుళ్లలో శివరాత్రి జాగరణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి జాగరణ సందర్భంగా ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిట్యాల సిఐ మల్లేష్ ,గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

**రేగొండ,ఫిబ్రవరి 27 ( జనం సాక్షి):** ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మండలంలోని జెడ్పిహెచ్ఎస్ లో జరగగా గురువారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో పోలింగ్ ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ రవి, తహసీల్దార్ శ్వేతతదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన దుద్దిల్ల శీను బాబు

**కాటారం, ఫిబ్రవరి 27 (జనం సాక్షి ):** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహోదరుడు, శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు పరిశీలించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, మహా ముత్తారం మండలాల్లో శ్రీనుబాబు విస్తృతంగా పర్యటించారు. మహాముత్తారంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగమల్ల దుర్గయ్య, మాజీ జెడ్పిటిసి లింగమల్ల శారద, మాజీ సర్పంచ్ లు బెల్లంకొండ కిష్టయ్య, గంటా దేవేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాం నారాయణ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

## పోలింగ్ కేంద్రంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం నిర్వహించగా ములుగు జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. ఓటు హక్కు కలిగిన ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 628 మంది ఓటర్లు ఉండగా 92.83 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఎన్నికలు పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 9 మండల కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 09 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు జిల్లా కేంద్రం లోని జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంను పరిశీలించారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగుతున్న సరళిని కలెక్టర్ తో పాటు అదరపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ ఏజెన్సీ గ్రామాలలో పర్యటించి పరిశీలించారు.

**మల్హార్, ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల పరదిలోని కొయ్యూరు గ్రామం లోని ఎమ్మార్సీ భవనం లోని పోలింగ్ కేంద్రం 497 లో గ్రాడ్యుయేట్లు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం పోలింగ్ 75.34 శాతం పోలైనట్లు ఎన్నికల అధికారి శ్రీజ ఎన్నికల వివరాలను వెల్లడించారు.

**పాలకుర్తి, ఫిబ్రవరి 27(జనంసాక్షి):** మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ మందకోడిగా సాగింది. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 84 ఓట్లు ఉండగా, 4 గంటల వరకు 75 ఓట్లు పోలయ్యాయి.

**చిట్యాల ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 63లో 44 మంది ఉపాధ్యాయులకు గాను 41 మంది ఉపాధ్యా యులు తమ ఓటు హక్కును వినియోగించినట్లు తహసిల్దార్ నల్లబెల్లి హేమా తెలిపారు. పోలింగ్ సరళిని భూపాలపల్లి అదనపు కలెక్టర్ అశోక్ ,ఆర్డిఓ రవి ,డిఎస్పీ సంపత్ కుమార్ పరిశీలించారు.

**మహదేవపూర్, ఫిబ్రవరి 27 (జనంసాక్షి) :** మహదేవపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్












పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఉపాధ్యాయ పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. తమ అభ్యర్థికి ఓటు హక్కును సింగిల్ విండో చైర్మన్ చర్ల తిరుపతిరెడ్డి వినియోగించుకున్నారు.

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 27(జనం సాక్షి):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో 59 మంది ఉపాధ్యాయులకు గాను 56 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 27(జనం సాక్షి) :**
భీమదేవరపల్లి కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం ను గురువారం కాజీపేట్ ఏసీపీ తిరుమల్ ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ సందర్శించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు మొత్తం 1364, ఉండగా పురుషులు 660,మహిళలు 361,ఉపాధ్యయ ఎమ్మెల్సీ ఓటర్ల మొత్తం 53,ఓట్లు 45,మేల్ 38,ఫిమేల్ 07,పోలైన ఓట్లు 54 పోలైనివి ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియ్యోగించుకున్నారని తహశీల్దారు ప్రవీణ్ కుమార్ తెలిపారు.




## జిల్లాలో విరివిగా న్యాయ అవగాహనా కార్యక్రమాలు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 27 (జనం సాక్షి):** రాజీమార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలనే ఉద్దేశం తో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విరివిగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భూపాలపల్లి పట్టణంలోని గురువారం అంగడిలో మొబైల్ వ్యాన్ తో కార్యక్రమం నిర్వహించారు. మార్చి 8న జాతీయ లోక్ నిర్వహించడం జరుగుతుందని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు. మొబైల్ వ్యాన్లో అంగడికి చేరుకున్న న్యాయసేవాధికార సంస్థ బృందం మైక్ ద్వారా న్యాయ అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కోనాపురం శ్రీలక్ష్మీనరసింహాస్వామి గుట్టపై మహాశివరాత్రి ఉత్సవాలు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 27 (జనం సాక్షి):** మండలంలోని కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయం గుట్టపై బుధవారం ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.ఇందులో భాగంగా గుడి నిర్మాణంలో పలుమార్లు తన దాతృత్వాన్ని చాటుకున్న ఎడ్ల నరేందర్ రెడ్డిని సత్కరించారు.గుడి నిర్మాణ సమయంలో నీటి సప్లై చేయడానికి మోటార్, పైపులు, గర్భగుడిలోని టైల్స్ లను అందించడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులకు నరేందర్ రెడ్డి తెలిపారు. ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు.ఈ ఉత్సవాలలో భాగంగా చిన్నపిల్లలు నాట్యాలు వేస్తూ వచ్చినటువంటి భక్తులను మరియు గ్రామస్తులను అలరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పుల రఘుపతి, మండల అనిల్, గంధం నాగరాజు, హనుమాన్ల మల్లేశం, రాధారపు కుమారస్వామి, శివభక్తులు, గ్రామ నాయకులు, కుల పెద్దలు, మహిళలు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా సోమన్న రథోత్సవం



**పాలకుర్తి, ఫిబ్రవరి 27(జనంసాక్షి)** శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు గురువారం రథోత్సవాన్ని దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు, స్వామివారి రథాన్ని వివిధ రంగు రంగుల పూలతో అలంకరించగా, ఆలయ పూజారుల మంత్రోచ్చరణల నడుమ శివపార్వతీ, లక్ష్మీనర్సింహస్వామిల ఉత్సవ విగ్రహాలను రథం పై ఉంచి ఊరేగించారు, ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జీ రవీంద్ర శర్మ ముఖ్యఅతిథిగా హాజరై రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ రథోత్సవాన్ని దేవస్థానం గుట్ట వద్ద నుంచి గుడివాడ చౌరస్తా, గ్రామ పంచాయతీ, హనుమాన్ వీధి. జ్యోతిరావు పూలే చౌరస్తా, రాజీవ్ చౌరస్తా మీదుగా రజోత్సవాన్ని పద్మశాలి వాహనకారులు తీసుకొస్తుండగా, స్వామి వారలను వీక్షించేందుకు అడుగడునా భక్తులు మంగళ హారతులతో, కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.